క్లుప్తంగా

నేడు కూచిపూడిలో కంటి వైద్యశిబిరం

కూచిపూడి(మొవ్వ): ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మొవ్వ మండల శాఖ ఆధ్వర్యంలో కాశీబొట్ల నారాయణమూర్తి సహకారంతో పెదపూడి గ్రామంలోని కూచిపూడి – పెదపూడి వర్తక సంఘ కల్యాణ మండపంలో ఆదివారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సొసైటీ చైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు తెలిపారు. నాగమణి రెటీనా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ మచిలీపట్నం వైద్యులు గొరిపర్తి పవన్ కుమార్ బృందం వైద్య సేవలు అందిస్తారన్నారు. ఈ శిబిరంలో శుక్లాల పరీక్షలు, నీటి కాసులు, కంటి నరాల పరీక్షలు అత్యాధునిక పరికరాలతో నిర్వహిస్తామని తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సాగే వైద్య శిబిరాన్ని పరిసర ప్రాంతాల వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు



గుడివాడటౌన్: స్థానిక కాకర్లవీధి గీతామందిరం రోడ్డులో వేం చేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్, దేవస్థానం సంయుక్త ఆధ్వర్యంలో ఈ పూజలు నిర్వహించారు. పూజలో పాల్గొన్న భక్తులకు పూజా సామగ్రితో పాటు అమ్మవారి ప్రతిమ ఉచితంగా అందజేసినట్లు ఆలయ ఈఓ వై.శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దుద్దు చిన్నా, ధర్మ ప్రచార పరిషత్ గుడివాడ ప్రతినిధి కావూరి శ్రీధర్, ధర్మకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా రథ సప్తమి వేడుకలు



పామర్రు: నియోజకవర్గ వ్యాప్తంగా సూర్య భగవానుడి జయంతి(రథ సప్తమి) వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. వేకువ జామునే జిల్లేడు ఆకులతో పాటు రేగిపండ్లను శిరస్సుపై పెట్టుకుని తల స్నానాలను ఆచరించారు. అనంతరం ఇళ్ల ముంగిట ముగ్గులు వేసి చిక్కుడు ఆకులతో చేసిన రథంపై సూర్య భగవానుడుని అధిష్టించారు. బియ్యం, గోధుమలతో చేసిన పరమాన్నాలను చిక్కుడు ఆకుల్లో పెట్టి నైవేద్యంగా సమర్పించారు. సూర్యదేవుని ఆరాధనతో సకల రోగాలు నయమవుతాయని ప్రతీక. ప్రతి నిత్యం సూర్యాధన చేయలేని వారు మాఘ మాసం శుద్ధ సప్తమి నాడు సూర్యుడిని ఆరాధిస్తే సకల శుభాలు కలుగాతాయని భక్తుల నమ్మకం. అనారోగ్య సమస్యల నుంచి బయట పడేందుకు సూర్యారాధన మంచిదని పురాతన గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయని పండితులు తెలుపుతున్నారు.

పేదలకు ఆర్థిక సాయం అందజేత



తోట్లవల్లూరు: ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థికసాయం అందించటం అభినందనీయమని వల్లూరుపాలెం ఎంపీటీసీ సభ్యురాలు కాసరనేని అనూరాధ అన్నారు. గ్రామంలోని చింతపల్లి రాజారావు, నత్తా ఆదిశేషు, వసది గురుమూర్తి, షేక్ సైదులు, పి.సువర్ణ కుటుంబాలకు వైఎస్సార్ సీపీ నేత మేరుగు భీమారావు ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి రూ.5 వేల చొప్పున రూ.25 వేలు ఆర్థిక సాయాన్ని ఆమె పంపిణీ చేశారు. పేద కుటుంబాలకు ఆసరాగా నిలిచిన భీమారావును అనూరాధ అభినందించారు. సీహెచ్ సురేష్, దాసరి ఠాగూర్, టి. కోటేశ్వరరావు, కె.నరేష్, సుబ్బారావు పాల్గొన్నారు.

2న భవిత కేంద్రంలో వైద్యనిర్ధారణ శిబిరం

మండవల్లి: కైకలూరు ప్రభుత్వాస్పత్రి పక్కన గల భవిత కేంద్రంలో ఫిబ్రవరి 2వ తేదీ ఉదయం 9 గంటల నుంచి ప్రత్యేక అవసరాలు గల 18 ఏళ్లలోపు బాలబాలికలకు వైద్య నిర్ధారణ శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ కె.నరేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అవసరమైన కృత్రిమ కాళ్లు, చేతులు, వీల్‌చైర్స్, వినికిడి యంత్రం, మూడు చక్రాల సైకిల్, కాలిపర్స్, రోలేటర్లు, చంక కర్రలు మానసిక దివ్యాంగులకు అవసరమైన సామగ్రిని అందజేస్తారని తెలిపారు. ఉచిత టిఫిన్, భోజనం, రవాణా ఖర్చులు ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు. వైద్యశిబిరం సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గడప గడపలో ప్రజాశీర్వాదం

ఎమ్మెల్యేలు కైలే, డీఎన్నార్

తోట్లవల్లూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో గడప గడపలో ప్రజాశీర్వాదం లభిస్తోందని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ తెలిపారు. మండలంలోని రొయ్యూరులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం ఉత్సాహంగా జరిగింది. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే కైలే ఇంటింటికీ వెళ్లి గత మూడున్నరేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించటంతో పాటు బ్రోచర్లను పంపిణీ చేశారు. ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు, సూచనలు చేశారు.

ప్రజల నుంచి అనూహ్య స్పందన

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే అనిల్ కుమార్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందని చెప్పారు. గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన, ఇవ్వని హామీలను కూడా అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్‌రెడ్డి, సర్పంచ్ నిమ్మగడ్డ ప్రభుదాస్, మాజీ ఎంపీపీ కళ్లం వెంకటేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మోర్ల రామచంద్రరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ కిలారం శ్రీనివాసరావు, తహసీల్దార్ కట్టా వెంకటశివయ్య, ఎంపీడీఓ తుంగల స్వర్ణలత, ఎంపీటీసీ దారం రోజారాణి, నాయకులు నడకుదురు రాజేంద్ర, మోర్ల పూర్ణప్రసాద్, లుక్కా భరత్‌గౌడ్, లుక్కా విజయ్, చప్పిడి రాము, పంచాయతీ కార్యదర్శి శైలజ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.



రొయ్యూరులో సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, ప్రజాప్రతినిధులు

నవరత్నాలతో అభివృద్ధికి బాటలు

ముదినేపల్లి రూరల్: ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నవరత్నాలతో రాష్ట్రంలో అభివృద్ధికి బాటలు వేస్తున్నారని ఎమ్మెల్యే డీఎన్నార్ అన్నారు. మండలంలోని వడలి సచివాలయ పరిధిలోని గ్రామాల్లో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టిన తరువాత అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు. ప్రత్యేకంగా విద్య, వ్యవసాయ రంగాల్లో గతంలో ఎన్నడూ లేని అభివృద్ధిని సాధిస్తున్నట్లు చెప్పారు. పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబడిన వర్గాలు ఎస్సీ, ఎస్టీలు దూసుకుపోతున్నట్లు పేర్కొన్నారు. ఈ పథకాల అమలు చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు అనేక కుయుక్తులు పన్నుతున్నాయన్నారు. వీటిని తిప్పికొట్టి వైఎస్ జగన్‌ను మరోసారి సీఎం చేయాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు.



వడలిలో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, నాయకులు

151 రోజుల పండుగ...

నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించి శనివారం నాటికి 151రోజులు పూర్తయిన సందర్భంగా పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేతో భారీ కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన డీఎన్నార్ మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో రోజురోజుకు అభిమానం వెల్లువెత్తుతోందన్నారు. పార్టీ కార్యకర్తల ఉత్సాహాన్ని చూస్తుంటే మరో 30 ఏళ్లు ముఖ్యమంత్రిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగుతారనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, సర్పంచ్ మరీదు దుర్గశ్రీ, ఎంపీటీసీ పల్లి శ్రీదేవి, వైస్ ఎంపీపీలు రాచూరి రాధా, చొప్పర్ల సునీత, వైఎస్సార్ సీపీ మండలశాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, నేతలు నిమ్మగడ్డ భిక్షాలు, బొర్రా శేషుబాబు, ఈడే వెంకటేశ్వరరావు, కోమటి విష్ణువర్ధన్, బేతపూడి వెంకటరమణ, లేళ్ల ఆంజనేయులు, గూడపాటి వరప్రసాద్, శీలం రామకృష్ణ, మర్రివాడ వీరారెడ్డి, ముంగర గోపాలకృష్ణ, బలే నాగరాజు, మరీదు హనుమంతు, రాధా, మరీదు నాగయ్య, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ అధికారులకు సత్కారం



అధికారులను సన్మానిస్తున్న ఎంపీపీ అశోక్‌కుమార్, మండల పరిషత్ సభ్యులు



తహసీల్దార్ భరత్‌రెడ్డిని సన్మానిస్తున్న ఉప సర్పంచ్ బాల వెంకటేశ్వరరెడ్డి, వార్డుమెంబర్లు

పామర్రు: ప్రజలకు ఉత్తమ సేవలను అందించిన అధికారులను ప్రభుత్వం ప్రోత్సహించేందుకు ఉత్తమ సేవా పురస్కారాలను అందించి, గౌరవిస్తుందని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉత్తమ సేవా పురస్కార గ్రహీతలను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. పామర్రు మండలానికి ఆరు ఉత్తమ సేవా పురస్కారాలు రావటం ప్రశంసనీయమన్నారు. జిల్లా స్థాయిలో ఉత్తమ సేవా పురస్కారాలను తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి, ఎంపీడీఓ యద్దనపూడి రామకృష్ణ, ఐసీడీఎస్ సీడీపీఓ వి.భానుశ్రీ, పీఆర్ ఏఈ కార్యాలయం ఉద్యోగి వెంకటేశ్వరరావు, గ్రామ కార్యదర్శి అబ్దుల్ సలీమ్, కొమరవోలు గ్రామ అంగన్‌వాడీ టీచర్ జి. ప్రమీలారాణి అవార్డులు అందుకోవడం అభినందనీయమని చెప్పారు. వీరందరూ మండలానికి మరింతగా ఉన్నత సేవలను అందించి రాష్ట్ర స్థాయిలో అవార్డులను అందుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం అవార్డు గ్రహీతలకు శాలువాలు, పుష్పమాలలు, బొకేలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, ఎంపీటీసీలు టి.శ్రీనివాసరావు, యార్లగడ్డ పావని, కాకొళ్ల రాజ్యలక్ష్మి, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ హస్మతుల్లా, ఎంఈఓ విజయలక్ష్మి, గ్రామ సర్పంచ్‌లు కె.కస్తూరి, భట్టు పరంజ్యోతి, బి.శ్రీనవత, మండల రైతు సలహా మండలి అధ్యక్షుడు ఏ.శ్రీనాథ్‌రెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు ధనాల కృపావతి, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ ప్రమీల, గ్రామ కార్యదర్శిలు ఆర్.సుబ్రహ్మణ్యేశ్వరరావు, సోమేశ్వరరావు, నాయకులు ముప్పిడి సురేష్‌రెడ్డి, బీవీ రాఘవులు, ఏ శ్రీహరి పాల్గొన్నారు.

తహసీల్దార్ భరత్‌రెడ్డికి సన్మానం

పామర్రు: ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపికై జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా నుంచి అవార్డు స్వీకరించిన పామర్రు తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డిని పామర్రు ఉప సర్పంచ్, వార్డుమెంబర్లు, స్థానిక పార్టీ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. ఉప సర్పంచ్ బాల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. మండలానికి వచ్చిన తక్కువ సమయంలోనే ఎన్నో రకాల సేవలను ప్రజలకు అందించారన్నారు. ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరిస్తూ వారికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు కిట్టు, ఎస్.శ్రీలక్ష్మి, నాయకులు ఎం.సుబ్రహ్మణ్యం, ఎన్.సింహాచలం, ఎన్‌వీ నాంచారయ్య పాల్గొన్నారు.

ప్రజలు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

కైకలూరు(కలిదిండి): ప్రజలు ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంత జీవితాన్ని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) చెప్పారు. మూలలంకలో శనివారం నిర్వహించిన పెద్దింట్లమ్మ పునఃప్రతిష్ఠ, ధ్వజస్తంభ, భోజనశాల ప్రారంభోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పెద్దింట్లమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అమ్మను వేడుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మహాదేవ విజయబాబు, ఎంపీటీసీ రావాడి బాలబాలాజీ, పీఏసీఎస్ అధ్యక్షుడు నామని అన్నవరం, నాయకులు రామకృష్ణారెడ్డి, బండి తులశీరావు, నీలపాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కైకలూరులో..

స్థానిక వెలంపేట గీతామందిరంలో ధనుర్మాస మేలు కొలుపు వేడుకలో భాగంగా జరిగిన అన్నసమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే డీఎన్నార్ దంపతులు పాల్గొన్నారు. శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు.



మూలలంకలో పెద్దింట్లమ్మ విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డీఎన్నార్

వృద్ధులకు పెన్షన్ల పంపిణీ

పామర్రు: పామర్రు మండల రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో వృద్ధులకు గౌరవ పెన్షన్ పంపిణీ కార్యక్రమం శనివారం స్థానిక ఏఎస్ఎం హైస్కూల్‌లో నిర్వహించారు. ఈసందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బొమ్మారెడ్డి రాజశేఖర్‌రెడ్డి, భీమవరపు శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతూ.. దాతలు దొంతిరెడ్డి నాగేశ్వరరెడ్డి, పుట్లమ్మల జ్ఞాపకార్థం వారి రెండో కుమార్తె, అల్లుడు బొమ్మారెడ్డి పద్మజ, గోపాలరెడ్డిల ఆర్థిక సహాయం రూ.1.20లక్షలు, ఇతర దాతల సహకారం రూ.1.80 లక్షలతో పెన్షన్లను అందజేశామన్నారు. మండల పరిధిలోని 25 మంది వృద్ధులకు ఒక్కొక్కరికి నెలకు రూ.1000లు చొప్పున ఏడాది పాటు పెన్షన్ ఇస్తామని చెప్పారు. దాతలు ఇస్తున్న సహకారం ఎంతో అభినందనీయమన్నారు. అసోసియేషన్ ద్వారా పేద విద్యార్థులకు ఉపకార వేతనాలను అందిస్తున్నామని చెప్పారు. ఎన్ఆర్ఐ గుజవర్తి శ్రీరామకృష్ణారెడ్డి, జి.బాబి శ్రీధర్‌రెడ్డి, పద్మజారెడ్డి, గోపాలరెడ్డి, మోరా సుధాకర్‌రెడ్డి, మోరా వెంకట్రామిరెడ్డి తదితర దాతల చేతుల మీదుగా వృద్ధులకు పెన్షన్‌ను అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి బొంతు సుధాకర్‌రెడ్డి, ఏఎస్ఎం ప్రిన్సిపాల్ ఏ.పూర్ణచంద్రారెడ్డి, అసోసియేషన్ సభ్యులు ఏరువ కోటిరెడ్డి, ఎం.కిరణ్‌రెడ్డి, సంగం సుబ్బారెడ్డి, బొమ్మారెడ్డి సీతారామిరెడ్డి, బొమ్మారెడ్డి బుచ్చిరెడ్డి, బి రామకృష్ణారెడ్డి, ఎస్.సాంబిరెడ్డి పాల్గొన్నారు.



పెన్షన్లు అందుకున్న వృద్ధులతో దాతలు

పశు సంరక్షణకు ప్రభుత్వం పెద్దపీట

గుడివాడటౌన్: పశువుల సంరక్షణకు పెద్దపీట వేస్తూ పశుపోషకులకు అండగా ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యమని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె.చంద్రశేఖరరావు తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవా వాహనాన్ని ఆయన ప్రారంభించారు. రూ.70 లక్షలతో ఈ వాహనాన్ని ఏర్పాటు చేశారని, ప్రతి నెల రూ.1.90 లక్షలు మెయింటెనెన్స్ ఖర్చులు జీవీకే సంస్థ సమకూరుస్తుందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పశువైద్యానికి కావలసిన పూర్తి వెసులుబాటు ఇందులో ఏర్పాటు చేశారని చెప్పారు. మూగజీవులు తీవ్ర అనారోగ్యానికి గురైతే సంచార వాహనం రైతు ఇంటి వద్దకే వెళ్లి వైద్య సేవలందిస్తుందన్నారు. పశువు ఆరోగ్య పరిస్థితిని బట్టి అవసరమైతే పశువును ఆరోగ్యకేంద్రానికి తరలించడానికి ఈ వాహనం ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో వైద్యులు టి.మాధవరావు, నరసింహారావు, చిన వెంకటరెడ్డి, హరికృష్ణ, హనుమంతరావు, వేణు, చింతయ్య, లతశ్రీ, రమ్య, జయంతి, సంచార వాహన వైద్యుడు ఎన్.రంగారావు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



పశు సంచార వాహనాన్ని ప్రారంభిస్తున్న వైద్యబృందం

చట్టాలపై అవగాహన అవసరం

కైకలూరు: చట్టాలపై ప్రతి ఒక్కరూ కనీస అవగాహన కలిగి ఉండాలని కైకలూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి కె.శ్రీహరి చెప్పారు. కైకలూరు పంచాయతీ కార్యాలయం వద్ద లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రతి 50 గృహాలకు ఒక వలంటీర్ సేవలు అందిస్తున్నారన్నారు. అదే విధంగా వలంటీర్లు కనీస చట్టాలపై అవగాహన పెంచుకుని వాటిని ప్రజలకు వివరించాలని సూచించారు. పోలీసులు అరెస్టు చేసిన 24 గంటలలోపు సదరు వ్యక్తిని కోర్టు ముందు హాజరుపర్చాలన్నారు. అదే విధంగా మహిళను అరెస్టు చేసినప్పుడు కచ్చితంగా మహిళా పోలీసు ఆమెతో ఉండాలన్నారు. ప్రామిసరీ ఖాళీ నోటుపై సంతకాలు చేయవద్దని సూచించారు. బార్ అసోషియేషన్ అధ్యక్షుడు తెలగంశెట్టి శ్రీనివాసరావు ప్రామిసరీ నోట్లు, ఏపీపీ వడ్లాని శ్రీరామచంద్రమూర్తి అగ్రిమెంట్లు, వకల్తా, లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్టు, న్యాయవాది పి.పవన్‌కాంత్ మోటార్ వెహికల్ యాక్టు గురించి వివరించారు. జడ్జిని సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి దంపతులు సన్మానించారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



కైకలూరు పంచాయతీ కార్యాలయంలో అవగాహన కల్పిస్తున్న జడ్జి శ్రీహరి

అధికారుల అపూర్వ కలయిక

గుడివాడటౌన్: ప్రభుత్వ ఉద్యోగులు కొంతకాలం ఒక ప్రాంతంలో సేవలందించి బదిలీపై వెళుతూ ఉంటారు. కొన్నిసార్లు పదోన్నతులపై తిరిగి రావడం కూడా సర్వసాధారణం. అయితే గుడివాడ పట్టణానికి వివిధ హోదాల్లో సేవలందించిన ముగ్గురు అధికారులు తిరిగి ఒకే చోట పట్టణానికి సంబంధించిన అంశంపై కలవడం ఇక్కడ ప్రత్యేకతను సంతరించుకుంది. ప్రస్తుత కలెక్టర్ రంజిత్ బాషా 2011–13లో గుడివాడ ఆర్డీఓగా సేవలందించారు. ప్రస్తుత గుడివాడ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న వి.మురళీకృష్ణ అప్పట్లో తహసీల్దార్‌గా సేవలందించారు. 2014 సాధారణ ఎన్నికల్లో మురళీకృష్ణ తూర్పు గోదావరి జిల్లాకు బదిలీకాగా ప్రస్తుత ఆర్డీఓగా పనిచేస్తున్న పి.పద్మావతి ఆయన స్థానంలో తహసీల్దార్‌గా సేవలందించారు. ప్రస్తుతం టిడ్కో ఇళ్లపై సమీక్ష జరుగుతున్న తరుణంలో ఈ ముగ్గురు అధికారులు ఒకే వేదికను పంచుకోవడం ప్రత్యేకతను సంతరించుకుంది.



టిడ్కో ఇళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా, ఆర్డీఓ పద్మావతి, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ

కనులపండువగా భావనాఋషి విగ్రహ ప్రతిష్ఠ

కోడూరు: భద్రావతి సమేత భావనాఋషి స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ కనుల పండువగా నిర్వహించారు. ఆరో వార్డులో నూతనంగా నిర్మించిన ఆలయంలో భావనాఋషి స్వామి విగ్రహాన్ని శనివారం ఉదయం 9.39 గంటలకు ప్రతిష్ఠించారు. ఉపాలయంలో లక్ష్మీగణపతి విగ్రహ ప్రతిష్ఠ కూడా జరిగింది. అనంతరం స్వామివార్ల శాంతి కల్యాణాన్ని నిర్వహించారు.

ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఐదు వేల మందికి అన్నసమారాధన నిర్వహించారు. జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకటసత్యనారాయణ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, ఎంపీటీసీ బడే గంగాధరరావు స్వామివార్లను దర్శించుకొని పూజలు చేశారు.

200 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

కోనేరుసెంటర్: బందరు మండలంలో సారా స్థావరాలపై రూరల్ పోలీసులు దాడులు నిర్వహించారు. సారా తయారు చేస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో సారా స్థావరాల కోసం గాలిస్తున్న రూరల్ సీఐ రవికుమార్‌కు తాళ్లపాలెం గ్రామ శివారు ముళ్లపొదల మధ్య ఓ వ్యక్తి సారా కాస్తున్నట్లు సమాచారం అందింది. రూరల్ ఎస్ఐ చాణక్య, సిబ్బందితో కలిసి దాడి చేశారు. సారా తయారు చేస్తున్న బెజవాడ ఏడుకొండలును అదుపులోకి తీసుకున్నారు. 200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఏడుకొండలును స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

మెనూ సక్రమంగా అమలుచేయాలి



ముదినేపల్లిరూరల్: మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి మారిన మెనూ సక్రమంగా అమలు చేయాలని ఎంఈఓ డి.రామారావు ఆదేశించారు. మండలంలోని చినకామనపూడి ఎంపీయూపీ పాఠశాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు మధ్యాహ్న భోజన పథకంలో పలు మార్పులు చేశారన్నారు. వీటిని కచ్చితంగా అమలు చేస్తూ ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలని సూచించారు. ఎస్ఏ–1 పరీక్షల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థుల జాబితాలను తరగతుల వారీ తయారుచేయడంతో పాటు విద్యార్థులు సాధించిన మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ప్రగతి గురించి ప్రధానోపాధ్యాయుడు ఎస్.రామోజీ, ఉపాధ్యాయుడు కృపాకర్ ఎంఈఓకు వివరించారు.

పురస్కారాల ప్రదానం



పురస్కార గ్రహీతలతో నిర్వాహకులు

గుడివాడటౌన్: సమాజంలో కళాకారుల సేవలు ఎనలేనివని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. హాస్యరత్న నట ప్రభాకర పామర్తి సుబ్బారావు వర్ధంతిని పురస్కరించుకుని శనివారం సాహితీవేత్తలకు, సేవా కార్యకర్తలకు పురస్కారాలు అందజేశారు. తొలుత స్థానిక కైకాల సత్యనారాయణ కళామందిరంలో గల పామర్తి సుబ్బారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి రేడియాలజిస్ట్ అబ్దుల్ షుకూర్, మున్సిపల్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎస్వీ కృష్ణయ్య, ఎంవీజీ ఆంజనేయులు, డి.శివరామకృష్ణయ్యలను సేవా పురస్కారాలతో సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ బండారు రాధాకృష్ణ, మట్టా యుగంధర్, భవిరి శంకరనాథ్, మన్యం శ్రీనివాసరావు, నరహరశెట్టి ప్రసాదు, వంశీ, పి.సుబ్బారావు, అజయ్‌బాబు, మల్లిక్, మట్టా రాజా పాల్గొన్నారు.

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడటౌన్: హజరత్ సయ్యద్ మొహీనుద్దీన్ బాబా గంధోత్సవాలను పురస్కరించుకుని ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ సంక్షేమానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వేళలా అండగా ఉంటారన్నారు. ముస్లిం సంచార జాతులను గుర్తించి వారికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వలన రాజకీయంగా వారు ఎదగడానికి ఆయన అవకాశం కల్పించారన్నారు. కార్యక్రమంలో ముస్లిం సంచారజాతి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ షేక్ సయ్యద్, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు షేక్ బాజీ, ముస్లిం పెద్దలు మౌలాలి, సయ్యద్ గఫార్ పాల్గొన్నారు.

మండలానికి ఐదు కమ్యూనిటీ హాళ్లు మంజూరు

పామర్రు: మండలానికి ఐదు కమ్యూనిటీ హాళ్లు మంజూరయ్యాయని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని నిభానుపూడి, అడ్డాడ, ఐనంపూడి, కొమరవోలు, బల్లిపర్రు గ్రామాలకు ఒక్కొక్కటి చొప్పున కమ్యూనిటీ హాళ్లు మంజూరయ్యాయన్నారు. ఆయా గ్రామాల్లో 500 చదరపు అడుగు స్థలంలో ఈ హాళ్ల నిర్మాణాలు చేపడతామని చెప్పారు. ఒక్కొక్క కమ్యూనిటీ హాల్‌కు రూ.25 లక్షల చొప్పున మొత్తం రూ.1.25 కోట్లు కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందన్నారు. త్వరలో నిర్మాణం పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎంపీపీ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వై.రామకృష్ణ పాల్గొన్నారు.

న్యాయశాఖ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం–2023 క్యాలెండర్‌ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక ఆమె చాంబర్‌లో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను న్యాయమూర్తి దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ వరప్రసాద్, ఎ. వేణుగోపాల్, సంఘ నాయకులు టి. రామ్మోహనరావు, ఎస్వీ నరసింహారావు, ఎంఎస్ రజనీకుమార్, సీహెచ్ భద్రయ్య, ఎన్. సునీత తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక